# అప్పగింత



ఆర్.ఎస్. హైమవతి

పెళ్ళి పందిరి కోలాహలంగా ఉంది. ఆడ పెళ్ళి వారు ఏదో పని మీద ఇటూ అటూ ఆదరా బాదరా తిరుగుతున్నారు. మగ పెళ్ళివారు కొందరు ఆడ పెళ్ళి వారికి ఆ పనీ, ఈ పనీ పుర మాయిస్తూ దర్జాగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు....

పెళ్ళికొచ్చిన చుట్టాలు ఇటువైపు వారు, అటు వైపు వారు గుంపులు గుంపులుగా ఒక్కోచోట చేరి నవ్వులు, కబుర్లు, కేరింతలు తమ లోకమే వేరన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

పెళ్ళికెదిగిన అమ్మాయి లున్న తల్లిదండ్రులు తమ అమ్మాయిలకి ఈడైన పెళ్ళి కొడుకుల జాబితా తయారు చేసుకుంటూ అందుకు తగిన విషయ సేకరణలో నిమగ్నమయ్యారు.

అది సుజాత పెళ్ళి. సుజాత —రుక్మిణీ కృష్ణా రావులకి ఒక్కతే కూతురు. ఎంతో అపురూపంగా —ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్నారు.

ఆ దంపతులు సుజాతని, మరీ గొంతెమ్మ కోరికలు కోరితే తప్ప సాధారణంగా సుజాత కోరిన ఏ కోరికా వారు కాదనకుండా తీర్చారు.

పెళ్ళైన అయిదారు సంవత్సరాల వరకూ సంతానంలేకపోవడంతో —తమకు సంతానం కలగదేమోనని భయపడి డాక్టర్ల చుట్టూ, గుళ్ళ చుట్టూ, గోపురాల చుట్టూ తిరిగారు. కృష్ణారావు, రుక్మిణి, చివరికి వారి నోముల పంటగా పుట్టింది సుజాత. ఇక వారి ఆనందానికి అంతులేదు. ఆ చిన్నారి శరీరంలో అణువణువూ తాకి గుండెలకు హత్తుకుని పరవశించిపోయారా దంపతులు. వారి కళ్ళ నుండే ఆనంద బాష్పాలు ప్రవహించాయి. అవధులు లేని ఆనంతందో మాటలు పెగలక మూగలయ్యారు. కొన్ని నిమిషాలు ఆ దంపతులు.

సుజాత ప్రతి చూపూ, ప్రతి కదలిక, ప్రతి పలుకూ వారి హృదయ తంత్రులను మీటి ఆనంద పరవశుల్ని చేస్తూ వచ్చింది.

చిన్నప్పుడే స్కూలుకి పంపితే తమ పాప కష్టపడుతుందని ఇంటి దగ్గరే ట్యూషను చెప్పించి ఆరు సంవత్సరాలు దాటాక ఎంట్రెన్స్‌లు రాయించి స్కూల్లో చేర్చారు కృష్ణారావు సుజాతని.

స్కూలులో దింపడానికీ, తీసుకునిరావడానికి బస్సు, రిక్షా అయితే అవస్థ పడుతుందని తను స్కూటర్లో దింపి భార్యని ఆటోలో తీసుకుని రమ్మనేవాడు.

పెద్దదై కాలేజీకి వచ్చాక కూడా అలాగే చేయబోతే —"ఏమిటి నాన్నా ? నేనా మాత్రం రాలేనా ? అమ్మ వచ్చి నన్ను తీసుకురావాలా ? మా స్నేహితులంతా నన్ను చూసి నవ్వుతున్నారు. "ఇంకా బుజ్జి పాపావా ? అంటూ వేళాకోళం చేస్తున్నారు. వెళ్ళేటప్పుడు ఎటూ స్కూటర్లో మీరు దింపుతున్నారుగా ! వచ్చేటప్పుడు మా ఫ్రెండ్స్‌తో కలిసి నేనే వచ్చేస్తున్నాను" అంటూ వారించింది సుజాత.

అప్పటి నుంచే ఆ దంపతుల గుండెల్లో తమ గారాల పట్టి సుజాత తమ నుంచీ దూరమైపోతోందనే భావన మొదలైంది.



ఈ సినిమాలో మీది మూగపాత్ర చెప్పాడు డైరక్టర్ నటుడితో

అదే సరే మావిడ్ని కూడా హైదరాబాద్ ఎందుకు తీసుకురమ్మన్నట్టు అడిగాడు నటుడు అవిడ ఎదురుగా ఉంటే షూటింగ్‌లో మీ యాక్షన్ నేచురల్‌గా ఉంటుందని చెప్పాడు డైరక్టర్.

సుజాతకి యుక్త వయస్సు వచ్చినా ఆమెకి పెళ్ళి చెయ్యాలనే ఆలోచన రాలేదా దంపతులకి. ఆమె ఇంకా చిన్నపాపే వారి దృష్టిలో !

"అమ్మాయికింకా పెళ్ళి చెయ్యవా?" అంటూ వారి ఫ్రెండ్స్, ఇరుగు పొరుగు వారు అడగడంతోను —

"నాన్నా ! నా ఫ్రెండ్‌కి పెళ్ళయింది" అంటూ సుజాత తరచూ ఆనందంగా తన స్నేహితురాళ్ళ పెళ్ళి వివరాలు చెపుతుండడంతో — ఇక తాము సుజాతకు పెళ్ళి చెయ్యాక తప్పదు అన్న నిర్ణయానికి వచ్చారు.

తమ ఇంటి దగ్గరే ఉండే అల్లుడు దొరుకుతాడేమోనని భావించాడు కృష్ణారావు. ఎవ్వరూ అందుకు సమ్మతించలేదు. పైగా సుజాతే ఎదురు తిరిగింది.

"ఏమిటి నాన్నా ? ఇల్లరికమా ? నా స్నేహితులందరూ ఆనందంగా అత్తవారిళ్ళకి వెళ్ళి కాపురాలు చేసుకుంటుంటే —నేనూ —నా భర్తా అనామకుల్లా మీ ఇంట్లో పడి ఉండాలా ?" అంటూ ప్రశ్నించింది సుజాత.

"ఏమిటమ్మా నువ్వనేది ? ఇది మా ఇల్లా ? నీ ఇల్లు కాదా ? నీ కోసమే కదమ్మా సర్వం ధారపోశాము?" అన్నాడు కృష్ణారావు మాట తడబడుతూ గుండెలు కొట్టుకుంటుండగా.

రుక్మిణి కళ్ళనీళ్ళు చీర కొంగుతో తుడుచుకుంటోంది.

"స్త్రీకి భర్త ఇల్లే తన ఇల్లు. అన్న ఆచారం అనాదిగా వస్తున్నదే కదా నాన్నా ! ఎందుకలా బాధపడతారు ? వ్యక్తిత్వం ఉన్న ఏ పురుషుడైనా అత్తవారింట్లో ఉండడానికి అంగీకరించడు. నేను అటువంటి పురుషుణ్ణే గౌరవిస్తాను. ఆరాధిస్తాను" అంది సుజాత నిబ్బరంగా.

తమ రక్తాన్ని పంచుకుపుట్టి తమ చేతుల మీదుగా, అల్లారు ముద్దుగా పెరిగిన సుజాత ఎంత ఎదిగి పోయింది ? అని నివ్వెరపోవడం తప్ప మారుమాట్లాడలేకపోయారు దంపతులు.

★★ ★★ ★★

పెళ్ళి పందిట్లో హడావుడి కొంత సర్దుమణిగింది. తతంగాలు ఒకదాని వెంట ఒకటి జరుగుతున్నాయి. కృష్ణారావు, రుక్మిణి బంధువుల సాయంతో యాంత్రికంగా పనులు జరుపుతున్నారు.

"అప్పగింతల బట్టలు, అమ్మాయిని తీసుకు రండి" అంటూ స్టేజీ మీదినుంచీ పురోహితుడు అరుస్తున్నారు.

కృష్ణారావుకి చేతులూ, కాళ్ళూ ఆడడంలేదు. రుక్మిణి కుప్పకూలిపోయింది. ఆమె మనసు మనసులో లేదు. తను నవ మాసాలు మోసి కని అష్ట కష్టాలకి వోర్చి పెంచి పెద్ద చేసింది. అయినా ఇక ఈనాటితో తనకు ఆమె మీద ఎటువంటి హక్కు, అధికారం, అడిగే అర్హత వుండదు. తను ప్రాణానికి ప్రాణాధికంగా పెంచుకున్న సుజాత మీద సర్వహక్కులూ మరొకరికి ధారాదత్తం చెయ్యాలి. ఇది ఎంతటి ఆవేదన ! పైకి ఆక్రందించలేని గుండెలు పిండే ఆవేదన.

'ఏం చేస్తాం ! రుక్మిణీ ! అమ్మాయిని కన్న ప్రతి తల్లికీ ఈ ఆవేదన తప్పదు. లే ! అమ్మా ! లే !' అంటూ రుక్మిణి అక్కలు ధైర్యం చెప్తున్నారు ప్రక్కన నిలబడి.

కృష్ణారావు ఆవేదనని మరిచిపోవడానికి అర్థం, సందర్భం లేకుండానే ఏవేవో నలుగురితో మాట్లాడేస్తున్నారు.


అత్తమామలు, ఆడపడుచులు, బావగారు, పెళ్ళి కొడుకు మొదలుగా ఒక్కొక్కరికీ యాంత్రికంగా అప్పగిస్తున్నారు. అమ్మాయి చేతులు పాలల్లో ముంచుతూ వారి వారి చేతుల్లో

ఈ లోకంలో ఎవర్నీ నమ్మకూడదండీ అంది భార్య. ఎందుకో అడిగాడు భర్త

"మన పనిమనిషి రెండు పళ్ళాలు ఎత్తుకెళ్ళింది"

"ఏ పళ్ళాలు"?!

అదేనండీ మనం హోటల్లో ఎత్తుకొచ్చామే అవి....



పెడుతూ తల్లిదండ్రులిద్దరూ చెరోవైపు కూర్చుని ఉన్నారు. పురోహితుడు మంత్రం చదువుతున్నాడు. "ఇంత కాలంగా అల్లారు ముద్దుగా పెంచిన మా అమ్మాయినిఇక మీదట మీకు దాసిగా అప్పగిస్తున్నాను" అని దాన ర్థం.

ఆ మంత్రం వింటూ ఒక్కొక్కరికీ తమ ముద్దుల పట్టిని అప్పగిస్తూ ఉంటే గుండెలు తరుక్కుపోతున్నాయి.

కొందరు రుక్మిణి, కృష్ణారావులతో అన్నారు : "ఎందుకర్రా ! అంతలా బాధపడతారు ? నిక్షేపంలాంటి సంబంధం ! అల్లుడు ఇంజనీరు, మంచి ఉద్యోగం, అత్తవారు మంచివాళ్ళు. ఏదో చెడు జరిగిపోయినట్లు ఏడుస్తారేమిటి ? తప్పు —ఏడవకండి" అని.

మంచివాళ్ళని నలుగురూ చెప్పబట్టే చేశాం ! అయినా ఎవరెటువంటి వాళ్ళో అమ్మాయి వెళ్ళి కొన్నాళ్ళు కాపురం చేశాక గానీ తెలియదు. ఎన్ని కష్టాలకి వోర్చుకోవాలో చిట్టితల్లి. పోనీ అమ్మాయిని బాగా చూసుకుంటారనే అనుకుందాం.

అయినా అమ్మాయిని రమ్మనడానికిగానీ, చెయ్యమనడానికిగానీ ఇక తమకి అధికారం లేదే ! రమ్మనాలన్నా, ఏవైనా చెయ్యాలన్నా ప్రతి దానికీ వారి ఇంట్లో అందరి సలహాలూ, అందరి సంప్రదింపులూ జరగాలి. తమ పిల్ల మీద తమకి స్వతంత్రం లేదు. తమ అమ్మాయి మరొకరికి స్వంతం. అన్న ఆలోచననే ఎంత ఆవేదన కలిగిస్తుందో —అమ్మాయిలున్న తల్లి దండ్రులకే అర్థమౌతుంది.

భర్తతో తమ ఇల్లు వదిలి వెళ్తున్న సుజాత తల్లిని అడిగింది —"నువ్వెందుకమ్మా అంతలా బాధపడతావు?" నా భర్తతో నేను ఆనందంగా వెళ్తున్నాను. సంతోషంగా సాగనంపడానికి బదులు ఏమిటీ ఈ ఏడుపు ? నువ్వు నాన్నతో వస్తున్నప్పుడు అమ్మమ్మ ఇలాగే ఏడ్చిందా ?"



"అమ్మా నీకు నేనెలా దొరికాను"
అడిగాడు చింటు ముద్దుగా తల్లిని
డాడీని అడిగితే ఇచ్చారు అంది తల్లి...
అయితే మన పక్కింటి ఆంటీగారికి
నాలాంటి బాబే కావాలట డాడీని అడిగి
ఇప్పించుమమ్మీ అన్నాడు అమాయకంగా
చింటూ.

"ఏం నాన్నా ! నువ్వు అమ్మని తీసుకుని వచ్చినప్పుడు తాతగారు ఇలాగే బాధపడ్డారా ?" అంటూ తండ్రిని ప్రశ్నించింది. వారిరువురికీ గతం కళ్ళ ముందు మెదిలింది.

★★ ★★ ★★

నలుగురన్నదమ్ముల తర్వాత పుట్టింది రుక్మిణి. తల్లిదండ్రులు, అన్నదమ్ములు కూడా ఎంతో అల్లారుముద్దుగా పెంచారు. తను ఆడింది ఆట, పాడింది పాటగా సాగింది.

అమ్మకి కోడళ్ళు వచ్చారు. అమ్మకి పని చేసే వోపిక తగ్గింది. కోడళ్ళకి పన్లు చెప్పలేక తనకే పన్లు చెప్తూ ఉండేది. తను చేసేది.

ఒకరోజు అమ్మ అంది —"నాకు వయసు పైబడింది. వోపిక తగ్గిపోతోంది. ఇక ఎన్నాళ్ళో బ్రతకలేను.

నేను బ్రతికినన్నాళ్ళూ నువ్వు స్వతంత్రంగా నా దగ్గర ఉంటే... తర్వాత నీకు పెళ్ళయి వెళ్ళిపోయినా బాధపడేవాళ్ళుండరు" అని.

"ఛీ ! ఏమిటమ్మా ! నువ్వనేది ? నువ్వు బ్రతికినన్నాళ్ళూ నాకు పెళ్ళి, పేరంటం లేకుండా నీకు సేవలు చేస్తూ ఉండాలా ? వయసు మీరిపోయాక నన్నెవరు చేసుకుంటారు ? అయినా ఇదేం నీ కోరికమ్మా ? తల్లిదండ్రులు తాము బ్రతికి ఉండగా పిల్లల జీవితాలు స్థిరపడేటట్లు చూడాలనుకుంటారు. కానీ నీలా ఎవరూ కోరుకోరు.

అయినా చెప్తున్నాను. నా కంటూ ఇల్లు, నా భర్త నాకు కావాలి. నీకు, నీ కొడుకులకీ, కోడళ్ళకీ సేవలు చేస్తూ నా జీవితాన్ని ధారపొయ్యలేను" అంది తను స్థిరంగా.

తన పెళ్ళి స్థిరపడ్డాక అమ్మ కన్నీరు మున్నీరుగా ఏడ్చింది. తనకి సేవలు చేస్తూ ఉండకుండా తనకంటూ ఒక సంసారం ఏర్పడుతుంటే అమ్మ ఏడుస్తోందని తను అప్పుడు అపార్థం చేసుకుంది.

ఇప్పుడు ఆలోచిస్తుంటే ఆనాటి ఆమె ఆవేదన అర్థంమౌతోంది. నలుగురు కొడుకుల తర్వాత పుట్టిన తనని అపురూపంగా పెంచి పెద్ద చేశారు అమ్మా, నాన్న.

తనకి పెళ్ళి చేసి పరాయివాడికి అప్పగించడానికి ఆనాడు వారు పడిన ఆవేదన —ఆనాడు తన భర్త అనురాగంతో పరవశించిన తన మనసుకి అర్థం కాలేదు.

ఈరోజు తన అనుభవానికి వచ్చేసరికి అర్థమౌతోంది. కూతురు —అల్లుడితోపాటు కారెక్కుతుంటే —ప్రతి తల్లిదండ్రులకీ, అమ్మాయిలకీ ఈ ఎడబాటు తప్పదని గుండెదిటవు చేసుకుని యాంత్రికంగా చేతులూపారు రుక్మిణీ కృష్ణారావు.

పెంచిన జితేంద్రియుడైన కణ్వ మహర్షి శకుంతలని ఆత్తవారింటికి పంపుతూ కన్నీరు మున్నీరుగా ఏడ్చినట్లు పురాణాలు చెప్తున్నాయి.

ఇక సామాన్యుల పరిస్థితి అందునా ఈ కలియుగంలో పరిస్థితి చెప్పాలా ? పెళ్ళయ్యేంతవరకూ ఓ బాధ. అయిన తర్వాత దాని కాపురం ఎలా ఉందో, ఆ చిరు నవ్వులు నిలుస్తాయోలేదో అనే ఆలోచనలే తొలుస్తూ ఉంటాయి. అదే కన్న తల్లిదండ్రుల ఆవేదన.

ఈ ఆవేదనకు అంతేదీ ?

ఏరా అప్పారావ్ నువ్వు రాసే కథలో స్త్రీ
పతనం గురించి అంత క్షుణ్ణంగా ఎలా
రాయగలుగుతున్నావ్? అడిగాడు
రామనాథం.
"మావిడకి డైరీ రాయడం అలవాటు"
నాకేమో అది చదవడం అలవాటు
చెప్పాడు అప్పారావు.

